క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట రూరల్ : బాలెంల గ్రామ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో కామర్స్, గణితశాస్త్రం, చరిత్ర, రాజకీయ శాస్త్రం బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీలా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టు గ్రాడ్యుయేషన్ చేసి 55శాతం ఉత్తీర్ణత సాధించాలని, అధిక విద్యార్హతలు ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 12న కళాశాలలో తమ రెజ్యూమ్ సమర్పించాలని సూచించారు. 12న సోమవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు డెమో, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

12న స్పాట్ అడ్మిషన్లు

తిరుమలగిరి : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్లకు సంబంధించి స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ వై. సత్తయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల కోసం ఈ నెల 11 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. 12వ తేదీన స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అడ్మిషన్ల కోసం అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎన్‌ఎస్పీ డీఈ నవీకాంత్

సాక్షి ఎఫెక్ట్..

పెన్‌పహాడ్ : ఎల్ 24 ఎత్తిపోతల నడిచేదెలా అనే శీర్షికన సాక్షి దినపత్రికలో గురువారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం కోసం ఎన్ఎస్పీ అధికారులు శుక్రవారం అనంతారం గ్రామ శివారులోని శ్రీ వెంకటేశ్వర ఎల్ 24 ఎత్తిపోతల ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్పీ డీఈ నవీకాంత్ మాట్లాడారు. రెండు రోజుల్లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి నీటిని ఎత్తిపోయడానికి పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్పీ ఏఈ కుర్మయ్య, లిఫ్టు చైర్మన్ మల్గిరెడ్డి సంజీవరెడ్డి, రైతులు ఎడవెల్లి వెంకట్‌రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, బోళ్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

తుంగతుర్తి : ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి మాట్లాడారు. ఇళ్ల పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. దోమలు, ఈగల వల్ల మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, టైఫాయిడ్, కలరా లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఆటపాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ మౌనిక, వైద్యసిబ్బంది గాజుల సోమన్న, యాదగిరి, చారి, భారతి, శైలజ, కళాబృందం సభ్యులు నిర్మల, భిక్షపతి, రాములు, శ్రవణ్, ప్రియాంక పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

అర్వపల్లి : వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల సామాజిక ఆరోగ్య అధికారి ఎం.బిచ్చునాయక్ కోరారు. గురువారం అర్వపల్లిలోని కేజీబీవీలో సీజనల్ వ్యాధులపై బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దోమల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలుషితమైన నీటిని తాగవద్దని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, ఎస్ఓ నాగరాణి, ఏఎన్ఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మె

పెన్‌పహాడ్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని అన్నారు. కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, మృతి చెందిన కార్మికుడికి రూ. 10లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ వెంకటేశ్వరరావుకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ మండల అధ్యక్ష, కార్యదర్శులు రణపంగ వెంకన్న, నకిరేకంటి నర్సయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

స్వచ్ఛదనం, పచ్చదనానికి ప్రాధాన్యమివ్వాలి



తిరుమలగిరిలో మొక్క నాటుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



మద్దిరాల : కుక్కడంలో మొక్క నాటుతున్న కలెక్టర్



సూర్యాపేట : రోడ్డుపై ఊడుస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, తదితరులు



తుంగతుర్తి : స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



నూతనకల్ : వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి బాలు



చివ్వెంల : తిమ్మాపురం పాఠశాలలో మొక్క నాటుతున్న ఏపీఓ నాగయ్య



అర్వపల్లి : కొమ్మాలలో నీటిలో ఆయిల్‌బాల్స్ వేయిస్తున్న వైద్యసిబ్బంది

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో పచ్చదనం, పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎంపీడీఓ లాజర్, కౌన్సిలర్లు నరేష్, శ్రీనివాస్, శ్రీలత, సరిత, ప్రియలత, మేనేజర్ బుచ్చిబాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

మద్దిరాల : మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం కుక్కడం ఆవాసం లాక్య తండా రోడ్డు వెంబడి పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నీటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెడ్డిగూడెం, రామచంద్రపురం, గుమ్మడవెల్లి, కుక్కడం, కుంటపల్లి గ్రామాల్లోని రైతులతో మాట్లాడారు. రుణమాఫీ అవ్వని రైతులు ఆందోళన చెందొద్దని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కుక్కడంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, జెడ్పీ సీఈఓ అప్పారావు, డీఎల్పీఓ నారాయణరెడ్డి, డిప్యూటీ సీఈఓ శిరీష, మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, పశువైద్యాధికారి సుజాత, మిషన్ భగీరథ ఏఈ అఖిల్, మండల వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్, ఎంపీఓ ఇబ్రహీం, ఏపీఓ వెంకన్న, మాజీ ఎంపీటీసీ ముక్కాల అవిలమల్లు యాదవ్, మద్దెల భిక్షపతిగౌడ్, కోడి శ్రీనివాస్ యాదవ్, జలగం అచ్చయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి పుష్ప పాల్గొన్నారు.

సూర్యాపేట : పట్టణంలోని 1, 9, 14 వార్డుల్లో గురువారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. వీధి కుక్కల సంతాన నిర్మూలన, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 9, 14వ వార్డులలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ పాల్గొన్నారు. మురుగు ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, ఆయిల్ బాల్స్ వేశారు. 1వ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్లు, పగిళ్ల సుమీలరెడ్డి, మున్సిపల్ ఏఈ సుమంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, టీఎంసీ శ్వేత, వార్డ్ ఆఫీసర్లు, వార్డు జవాన్లు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు పర్యావరణాన్ని అందించాలి

తుంగతుర్తి : భావితరాలకు పర్యావరణాన్ని అందించాలని ఎంపీడీఓ శేషు కుమార్ అన్నారు. గురువారం కొత్తగూడెం గ్రామంలో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కృష్ణ, ఏపీఎం నరసింహ, గిరి, అరుణ, నాగమణి, సైదులు, నాగరాజు, విద్యాసాగర్, రాము, కృష్ణ, శంబయ్య, లచ్చయ్య, టెక్నికల్ అసిస్టెంట్స్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

నూతనకల్ : గ్రామాల్లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం పాటించినప్పుడే ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని మండల ప్రత్యేక అధికారి ఎం. బాలు అన్నారు. గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎర్రపహాడ్‌లో హెల్త్ సబ్ సెంటర్‌ను, పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, ఎంపీఓ శశికళ, ఏపీఓ శ్రీరాములు, సీహెచ్ఓ శరణ్‌నాయక్, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

చివ్వెంల: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏపీఓ ఇరుగు నాగయ్య అన్నారు. గురువారం ఐటీసీ, గ్రీన్ క్రాస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తిమ్మాపురంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్రాస్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ తండు నాగరాజు, హెచ్ఎం ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సైదులు, టీఏలు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ, పల్లె దవాఖానాల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. మురుగు గుంతల్లో ఆయిల్‌బాల్స్ వేయించారు. అలాగే జ్వరాల సర్వే నిర్వహించారు. చెత్తా, చెదారం తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి, వైద్యసిబ్బంది వశిత, సరస్వతి, శ్రీను, కవిత, రోజ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: గ్రామాలను స్వచ్ఛగా మార్చాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జ్వరం సర్వే నిర్వహించడంతోపాటు వీధి కుక్కలకు వ్యాక్సిన్ వేయించారు. గ్రామంలోని నిల్వ నీటిని, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి వెంకన్న, ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శి అఖిల్, టీఏ ఏకస్వామి పాల్గొన్నారు.

తుంగతుర్తి : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని సీఐ శ్రీనివాస్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ.ఏడుకొండల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా గురువారం గోరెంట్ల గ్రామంలో నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయించారు. దోమల నివారణ మందులను పిచికారీ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామెర్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, రాంమూర్తి, కంఠం, శ్రీనివాస్, భూసాని ఉమామహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

నాగారం : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎస్ఐ ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది శేఖర్, రవీందర్, నారాయణరెడ్డి, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : సింగారెడ్డిపాలెంలో దోమల మందు పిచికారీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ



తుంగతుర్తి పోలీస్ స్టేషన్ ఎదుట మొక్క నాటుతున్న సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది



మద్దిరాల : గోరెంట్లలో నిల్వ ఉన్న నీటిలో ఆయిల్‌బాల్స్ వేస్తున్న తహసీల్దార్, తదితరులు



నాగారం : మొక్క నాటుతున్న ఎస్ఐ ఐలయ్య

ఆర్థికసాయం అందజేత

మద్దిరాల : మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పులుగుజ్జ అవిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ గురువారం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పంపించిన రూ.10వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, లీగల్ సెల్ నాయకులు జిలకర్ర చంద్రమౌళి, మాజీ సర్పంచ్ అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అవిలయ్య, నాయకులు సూరారపు రాజు, రాజేంద్రప్రసాద్, సూరినేని తిరమల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి : అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.నవీన్‌రెడ్డి కోరారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జీడి రాధ, బి. పరమేశ్వరి, అరుణ, వీఓఏలు దేవరకొండ విజయ, బూర్గుల చంద్రకళ, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణ హైకోర్టు ఏజీపీగా పూల్‌సింగ్‌నాయక్



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన న్యాయవాది రమావత్ పూల్‌సింగ్ నాయక్ రాష్ట్ర హైకోర్టు సహాయ ప్రభుత్వ న్యాయవాది(ఏజీపీ)గా నియమితులయ్యారు. ఈ మేరకు లీగల్, లెజిస్లేటివ్ అండ్ జస్టిస్ కార్యదర్శి ఆర్.తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. పూల్‌సింగ్‌నాయక్ తుంగతుర్తి కోర్టులో న్యాయవాదిగా, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. అలాగే జిల్లా న్యాయసేవల అథారిటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా పనిచేస్తూ జైళ్లలో ఉన్న ఖైదీలకు ఉచితంగా న్యాయసహాయం అందిస్తున్నారు. పూల్‌సింగ్ గతంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది రచనారెడ్డి వద్ద జూనియర్ న్యాయవాదిగా పనిచేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం

చివ్వెంల : చివ్వెంల మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలకు చెందిన హెచ్ఎం జి.విమల, ఉపాధ్యాయులు వేములపల్లి జయశ్రీ, మిర్యాల శ్రీదేవిలు ఇటీవల బదిలీపై వేరే గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా గురువారం గ్రామస్తులు వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ జంపాల వెంకటేశ్వర్లు, హెచ్ఎం దయానిధి, ఉపాధ్యాయులు పద్మశ్రీ, మోహన్‌రెడ్డి, రామక్రిష్ణ,, గ్రామస్తులు గోగుల వెంకన్న, గోగుల రమేష్,, గోగుల బాబు, గోగుల నాగమణి, తండు నాగరాజు, యూసిబీ తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగకు పకడ్బందీ భద్రత



డీఎస్పీని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సూర్యాపేటటౌన్ : ఈ నెల 11న పట్టణంలోని ఊర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఎస్పీ రవి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఊర ముత్యాలమ్మ అమ్మవారి గుడిని ఆయన సందర్శించి మాట్లాడారు. బోనాల పండుగ సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడం వల్ల కట్టుదిట్టమైన భద్రత కల్పించనున్నట్లు చెప్పారు. సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆలయ ఆవరణలో వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. షీ టీం బృందాలు కూడా మహిళా భక్తుల రక్షణ కోసం విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. భక్తులు పోలీసులకు సహకరించాలని, సంతోషంగా బోనాల పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఏఎస్ఐ శంకర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



ర్యాలీలో పాల్గొన్న న్యాయవాదులు

చివ్వెంల : జనగామాలో న్యాయవాద దంపతులు గద్దల మారుతిరావు-కవితలపై దాడి చేసిన సీఐ రఘుపతి, ఎస్ఐ తిరుపతిలను సస్పెండ్ చేసి, విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండవ రోజు విధులు బహిష్కరించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డపుకు మల్లయ్య, కోశాధికారి ధరావతు వీరేష్ నాయక్, జాయింట్ సెక్రటరీ పెండెం వాణి, లైబ్రరీ సెక్రటరీ ఎండీ అబ్దుల్ లతీఫ్, గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ జిలకర చంద్రమౌళి, ఈసీ సభ్యులు సుంకర రవి కుమార్, దండ వెంకట్ రెడ్డి, కోరిపెల్లి వెంకటేశ్వర్లు, రామారాజు, జి.రమాదేవి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం



బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

భానుపురి : ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితులు, వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ఆరోపించారు. గురువారం పట్టణంలోని నల్లాల బావి సెంటర్‌లో బడ్జెట్ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బడ్జెట్‌లో కేటాయింపులను సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, సీఐటీయూ జిల్లా నాయకులు వల్లపుదాసు సాయికుమార్, కేవీపీఎస్ జిల్లా నాయకురాలు ఇరుగు రమణ, సురేష్, సీఐటీయూ నాయకులు కోడి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

భట్టాచార్య మృతి తీరని లోటు



బుద్ధదేవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతి భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి అన్నారు. గురువారం పట్టణంలోని ఎంవీఎన్ భవన్‌లో భట్టాచార్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీరబోయిన రవి, వల్లపుదాసు సాయికుమార్, బి.రాంబాబు, కె.ఎల్లయ్య పాల్గొన్నారు.

కాంట్రాక్టర్లపై చర్య తీసుకోవాలి

భానుపురి : పట్టణంలోని 24 వార్డులో సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్య తీసుకోవాలని సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. గురువారం 24వ వార్డులో సీపీఎం వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సీసీ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లు, అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై నాసి రకంగా రోడ్లు వేయడంతో 6 నెలలకే ధ్వంసమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వన్ టౌన్ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య, సాధనాల లింగయ్య, మామిడి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు నిధుల సేకరణ



నిధులు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

తుంగతుర్తి : కేరళ రాష్ట్రంలోని వయానాడ్‌లో వరద బాధితుల సహాయార్థం మండల కేంద్రంలో గురువారం సీపీఎం నాయకులు నిధుల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు మాట్లాడారు. కేరళ రాష్ట్రంలో వచ్చిన వరదల కారణంగా ఎంతో మంది ప్రాణాలను కోల్పోయారని, గాయాలపాలయ్యారని అన్నారు. వారికి తోడ్పాటు అందించడం కోసమే నిధుల సేకరణ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బుర్ర శ్రీనివాస్, ముత్తయ్య, అంతయ్య, ప్రభాకర్, రాజేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఆట వస్తువుల బహూకరణ

అర్వపల్లి : మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రానికి అదే గ్రామానికి చెందిన దాతలు గురువారం సుమారు రూ.25వేల విలువ చేసే ఆటవస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సూపర్‌వైజర్ అనిత, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వి.సైదులు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాతలు సీతారాములు, సోమమ్మ, గోవర్ధన్, అనిల్‌కుమార్, వెంకన్న, లింగయ్య, బాలరాజు, అలీ, యాదగిరి, లింగయ్య, ఫర్హాన, అంగన్‌వాడీ టీచర్ టి.శివరంజని, పాఠశాల ఉపాధ్యాయురాలు ఆర్.సృజన, ఆయా పద్మ, యశోద, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష కుంకుమార్చన



పూజలకు హాజరైన భక్తులు

భానుపురి : లక్ష్మీ అమ్మవారు అవతరించిన ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆండాళ్ గోష్ఠి భక్త బృందం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో వివిధ పూలమాలలతో అలంకరించి పూజలు జరిపారు. ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు, అర్చక బృందం శ్రావణమాస వైభవాన్ని భక్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరెడ్డి, బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, మిరియాల రమేష్, వెంపటి తిరుపతయ్య, సుభాషిని, మంజుల, భువనగిరి పద్మ, సరోజ, ఉమారాణి, అరుణ, వెంపటి విజయలక్ష్మి, ఆండాళ్ గోష్ఠి భక్తబృందం పాల్గొన్నారు.

నేడు లక్ష తులసి పూజ..

శ్రీ బదరీ నారాయణ స్వామి తిరునక్షత్రం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి లక్ష తులసి పూజ నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ..

- రేఖ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు



అడివెంల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న రేఖ (ఫైల్)

అర్వపల్లి : రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గత నెలలో మండలంలోని 24 ప్రాథమిక పాఠశాలలకు చెందిన పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే అడివెంల గ్రామంలో రూ.5లక్షల వ్యయంతో పీర్లకొట్టం భవనాన్ని నిర్మించారు. వేసవిలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతిరోజు నీళ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ముస్లింలకు వారి పండుగ సందర్భంగా తోఫాలు, వివిధ రకాల సరుకులను పంచారు. క్రీడాభివృద్ధి కోసం క్రీడాకారులకు సాయమందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి నందు 9 జీపీఏ నుంచి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదు పోత్సాహక బహుమతులు అందించారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 1400మంది విద్యార్థులకు క్రీడాదుస్తులను పంపిణీ చేయనున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. మండలంలోని జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్, కాసర్లపహాడ్ జెడ్పీహెచ్ఎస్, అర్వపల్లి ప్రాథమిక పాఠశాల, అడివెంల ప్రాథమిక పాఠశాలల్లో తాగు నీటి సమస్య పరిష్కారం కోసం ఆర్వో ప్లాంట్లను బిగించారు. మూడు, నాలుగు రోజుల్లో నీటిని ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

> **రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు**
>
> రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొన్నేళ్ల నుంచి సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం. కోవిడ్ సమయంలో హైదరాబాద్‌లో సేవలు అందించాం. ప్రభుత్వ పాఠశాలలతోపాటు, విద్యాభివృద్ధికి ఫౌండేషన్ ప్రాధాన్యం ఇస్తోంది.
>
> – బోయలపల్లి రేఖ, జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి, ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు

విద్యుత్ లైన్ ఏర్పాటుకు చర్యలు



పనులను పరిశీలిస్తున్న అధికారులు

తిరుమలగిరి : తాటిపాముల గ్రామానికి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ప్రత్యేక లైన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రత్యేక లైన్‌కు ఎన్ని స్తంభాలు, ఎంత వైరు అవసరం ఉందని గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ గోపాల్, లైన్‌మన్ రాజేష్, కాంట్రాక్టర్ రమేష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నాయిని కృష్ణ, ఎర్ర యాదగిరి, బోయపల్లి కిషన్, పరశురాములు పాల్గొన్నారు.